## సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే చిట్టెం తనయుడు చాణక్యరెడ్డి



నర్వ మండలంలో ప్రచారం చేస్తున్న చిట్టెం చాణక్యరెడ్డి

నర్వ, నవంబర్17: ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తనయుడు, బీఆర్ఎస్ యువనాయకుడు చిట్టెం చాణక్య రెడ్డి అన్నారు. శుక్రవారం నర్వ మండలంలోని రాయికోడ్, రాజుపల్లి తదితర గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా, చిట్టెం రామన్నను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జయరాములు శెట్టి, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ జ్యోతికిరణ్ ప్రకాశ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అయ్యన్న, హన్మంత్‌రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటెయ్యాలి

- ఆర్ఐ శేఖర్‌బాబు

కృష్ణ, నవంబర్ 17 : ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్ఐ శేఖర్‌బాబు అన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలైన గుడెబల్లూర్, మూడుమాల్ గ్రామాల్లో శుక్రవారం జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొం దించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో అల్లర్లు సృష్టించే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సై విజయ్‌భాస్కర్,పోలీస్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతే ధ్యేయం

- ఆర్థికాభివృద్ధి కోసమే దళిత బంధు
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన జక్లేర్ గ్రామ దళితులతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ టౌన్ నవంబర్ 17: దళితుల అభ్యున్నతే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్ మండలం జక్లేర్ గ్రామంలోని దళితవాడకు చెందిన 300 మంది శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు ఎమ్మెల్యే గ్రామంలోని కర్రెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి దళితవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో దళితుల అభ్యున్నతికి ఏరాష్ట్రం ముందుకు రాలేదన్నారు. తెలంగాణలో దళితులను ఆర్థి కంగా అభివృద్ధి చేసేందుకే సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా దళిత బంధు పథకం అమలు చేస్తున్నా రన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు అంద జేస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. జక్లేర్ గ్రామ అభివృద్ధికి ఎన్ని నిధులు ఇచ్చినా సర్పంచ్ గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా స్వలాభం కోసం వేరే పార్టీలోకి వెళ్లిపోయాడన్నారు. ఎన్నికలు అయిన వెంటనే జక్లేర్ గ్రామంలోని దళితవాడను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా నన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని మరికల్ మండలం చిత్తనూరు, మక్తల్ మండలం గుర్లపల్లి, పారేవుల గ్రామ లకు చెందిన యువకులు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీలో చేరిన యువతకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సర్పంచుల సంఘం



బొడ్రాయికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

మండల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, సర్పంచ్ నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చిన్న హనుమంతు, రాజుల అశిరెడ్డి, ఆశప్ప, శంకర్, వీరేశ్వర్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు.

### బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాల్లో..

మక్తల్ మండలం ఖానాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండేందుకు బొడ్రాళ్లు ఏర్పాటు చేస్తారన్నారు.

### బీఆర్ఎస్‌కే మద్దతు..

తమ మద్దతు బీఆర్ఎస్‌కే ఉంటుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ మల్లెపువ్వు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి జుట్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం వారు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని కలిసి మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ జాతిని మోసంచేసేందుకే నరేంద్రమోదీ ప్రయత్నిస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపినా పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టడం లేదన్నారు. ఎస్సీలకు న్యాయం చేస్తున్న కేసీఆర్ వెంటే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉంటుందని తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

మక్తల్, నవంబర్17: మండలంలోని మాధన్‌పల్లి , రామసముద్రం గ్రామాల్లో సర్పంచ్ మంజుల గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటి ంటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో భూత్పూర్ సర్పంచ్ కుర్వ హన్మంతు, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్న నర్సి ంహులు, పార్టీ నాయకులు భీమేశ్వర్ రావు, రాఘవేందర్‌రెడ్డి, చెన్నయ్య గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, బండారి రాజు, బాలప్ప, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజ లప్ప, ఉపాధ్యక్షుడు సుదర్సన్‌గౌడ్, వార్డు సభ్యులు తిరుప తయ్య గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మక్తల్ పట్టణంలో..

మక్తల్ టౌన్, నవంబర్17: పట్టణంలోని అన్ని వార్డుల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు కారుగుర్తుకు ఓటేసీ ఎమ్మెల్యే చిట్టెంను గెలిపించాలంటూ ఇంటింట ప్రచారాన్ని చేపట్టారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, న్యాయవాది తిమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరం కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులుపాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

### ఊట్కూర్ మండలంలో..

ఊట్కూర్, నవంబర్ 17: మండలంలోని పులిమామిడి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే ఊట్కూర్, పెద్ద జట్రం, నిడుగుర్తి, తిప్రాస్‌పల్లి, బిజ్వారం, కొత్తపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు, సూర్యప్రకాశ్‌రెడ్డి, సుమంగళ, కతలప్ప, ఎంపీటీసీలు జ్యోతి తిరుమల్‌దాస్, రవి కుమార్, పద్మ, రాఘవరెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్రామారెడ్డి, శ్రీనివాసులు, మహేశ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జగదీశ్‌గౌడ్, జమీర్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు, నవంబర్ 17: ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్‌పార్టీకి ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లో మండల ముఖ్య నాయకులు బృందాలుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాయమాటలతో మభ్య పెట్టడానికి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ఆత్మకూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా మార్చుకుందామన్నారు. పిన్నెంచెర్ల, బాలకిష్టాపూర్, మూలమల్ల, జూరాల గ్రామాల్లో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పీఏసీఎస్ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి నేతృత్వంలో ఆరెపల్లి, కత్తెపల్లి, తిప్డంపల్లి, రేచింతల తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. మాజీ ఎంపీపీ మొగిళి శ్రీధర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆత్మకూరు పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటిస్తూ మసీదుల వద్ద ముస్లింలను కలిసి కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిట్టెంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరా రు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మక్తల్ పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూర్‌లో..



మక్తల్ మండలంలో..

## భక్తి శ్రద్ధలతో లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్ఠ

కృష్ణ, నవంబర్, 17 : మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలో నిర్మించిన ఆలయంలో శుక్రవారం లక్ష్మీదేవి విగ్రహంతో పాటు ధ్వజ స్తంభం ప్రతిష్ఠాపన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల స్లిప్పుల పంపిణీ

కృష్ణ, నవంబర్ 17 : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బీఎల్వోలు శుక్రవారం ఇంటింటికీ తిరిగి ఓటర్లకు ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సెక్టోరియల్ అధికారి లక్ష్మీనారాయణ, గిర్దావరి అమర్‌నాథ్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌రెడ్డి పరిశీలించి బీఎల్వోలకు సూచనలు చేశారు.

## జిల్లా స్థాయిలో విద్యార్థిని ప్రతిభ

ఊట్కూర్, నవంబర్ 17: జిల్లా సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలో చిన్నపొర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని అర్చన ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం విద్యార్థినితో పాటు సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు నర్సింహను సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

## చెరుకు ట్రాక్టర్ బోల్తా, డ్రైవర్ మృతి

నర్వ, నవంబర్17: చెరుకు ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి చెందాడు. ఎస్సై కురుమయ్య కథనం మేరకు మహారాష్ట్రకు చెందిన అజయ్ యశ్వంత్ కాంబ్లి (42) మక్తల్ మండల పంచలింగాల గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం పంచలింగాల నుంచి కొత్తకోట మండలం అప్పరాల వద్ద ఉన్న కృష్ణవేణి చక్కర కార్మాగారానికి చెరుకును తరలిస్తుండగా నర్వ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామం సమీపంలో అదుపుతప్ప బోల్తా పడడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.